నేడు గురుపూజోత్సవం

మణికొండ: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గోల్కొండ భాగ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10గంటలకు గురుపూజోత్సవం నిర్వహిస్తున్నట్లు భాగ్ సంఘచాలక్ గౌడ వేదప్రకాశ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వోటరీ టెక్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ కమటం సంజయ్, వక్తగా దక్షిణమధ్యక్షేత్ర ప్రచారక్ సుధీర్‌లు హాజరవుతున్నారని ఆయన వివరించారు.

రేపు మణికొండలో వనమహోత్సవం

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలోని అనంత పద్మనాభస్వామి దేవాలయం కొత్త రోడ్డులో సోమవారం వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ మొక్కలు నాటి ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రహదారి పనులు పరిశీలించిన పీసీసీ నేత



రహదారి పనులు పరిశీలిస్తున్న జల్లపల్లి నరేందర్

శంషాబాద్: హెచ్ఎండీఏ నిధులతో సాతంరాయి నుంచి లంగర్ గూడ వరకు కొనసాగుతున్న సీసీ రహదారి పనులను శనివారం పీసీసీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్ పరిశీలించారు. రహదారి పనులు నాణ్యతతో ఉండాలని ఆయన అధికారులను సూచించారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ



శంషాబాద్: పట్టణంలోని హిందు వికాస్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్లో చదువుతున్న పేద విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులను అందజేశారు. పట్టణంలోని మినీస్టేడియం వద్ద ఉన్న ప్రభుత్వ పాఠశాలతో పాటు ఎల్‌బీఎం ప్రయివేటు పాఠశాలలో కలిపి మొత్తం 700 మంది విద్యార్థులకు అందజేసినట్లు ఉత్సవ సమితి అధ్యక్షుడు దేవిరెడ్డి రఘునాథ్‌రెడ్డి తెలిపారు.

బీజేపీ ఓబీసీ మోర్చా కన్వీనర్‌గా శివకుమార్



శివకుమార్‌కు నియామక పత్రం అంజేస్తున్న లక్ష్మీనారాయణ

మణికొండ: మణికొండకు చెందిన బి.శివకుమార్‌ను ఓబీసీ మోర్చ నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు డి. లక్ష్మీనారాయణ తెలిపారు. పార్టీతో పాటు సమాజంలోని ఓబీసీ మోర్చ ప్రజల సమస్యలపై రాబోయే రోజుల్లో ఉద్యమాలు, పోరాటాలు చేయాలని సూచించారు. మణికొండ మున్సిపాలిటీకి చెందిన నాలుగవ వార్డు కౌన్సిలర్ ఎల్. వందననగేష్‌ను ఓబీసీ మోర్చ కార్యదర్శిగా నియమించామన్నారు.

'ఏక్ పేడ్ మాకె నామ్' కార్యక్రమం



మొక్కలు నాటుతున్న విశ్వవిద్యాలయం అధికారులు

ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిధిలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మాకె నామ్ కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్ ఆవరణలో శనివారం వివిధ రకాల మొక్కలు నాటాలు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆఫైర్స్ డాక్టర్ జెల్లా సత్యనారాయణ హజరై విద్యార్థులకు పర్యావరణంలో మొక్కల ప్రాదాన్యత గురించి వివరించారు.

మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శిగా అనితాదేవి



మణికొండ: భారతీయ జనతా పార్టీ మణికొండ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలిగా పనిచేస్తున్న అనితాదేవిని జిల్లా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శిగా శనివారం నియమించారు. ఈ మేరకు ఆమెకు పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి నియామక పత్రం అందజేశారు. తన పనితీరును గమనించి జిల్లా స్థాయి పదవిని అప్పగించటం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లర్ల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రెజ్లర్‌లతో జిల్లా కమిటీ నాయకులు

మణికొండ: రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా రెజ్లర్‌లను శనివారం ఎంపిక చేశారు. నార్సింగిలోని వీరాంజనేయ వ్యాయామశాలలో జిల్లా స్థాయి క్రీడాకారుల పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన 14 మంది క్రీడాకారులను రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశారు. వారు ఈనెల 14వ తేదీన యూసుఫ్‌గూడ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మెన్ ఆంజనేయులు, అధ్యక్షుడు కె. యాదయ్యలు తెలిపారు.





తరగతి గదిలో స్లాబ్ పెచ్చులూడిన దృశ్యం



అపరిశుభ్రంగా వాష్‌రూమ్‌లు

విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజేంద్రనగర్ మండలం, అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అపరిశుభ్రతకు నిలయంగా మారింది. దాదాపు 700 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుంటున్నారు. తరగతి గదుల్లో స్లాబ్ పెచ్చులు ఊడి పడుతుండటంతో విద్యార్థులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. స్కావెంజర్ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేయడంతో పాఠశాల ప్రాంగణం చెత్తచెదారంతో నిండిపోయింది. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో పాఠశాల భవనం సరిపోవడం లేదు. వెంటిలేషన్‌తో కూడిన విశాలమైన గదులను నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. స్కావెంజర్స్ స్థానంలో రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ సిబ్బందితో ప్రతిరోజు పాఠశాలను శుభ్రం చేయించాల్సి ఉండగా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. –అత్తాపూర్





అపరిశుభ్రంగా పాఠశాల వంటగది

సబ్‌స్టేషన్ నిర్మాణానికి కేసు ఉన్న భూమిని కేటాయించొద్దు



మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన నెక్నాంపూర్ వాసులు

మణికొండ: రాష్ట్ర హైకోర్టులో కేసు కొనసాగుతున్న భూమిని విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి కేటాయిస్తూ మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేశారని, ఆ సిఫారసును జిల్లా కలెక్టర్‌కు పంపవద్దని నెక్నాంపూర్ వాసులు మున్సిపల్ కమీషనర్ డి. ప్రదీప్‌కుమార్‌ను కోరారు. నెక్నాంపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 20లో 23.16 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో గతంలో దళితులు సాగు చేయటంతో దానిపై తమకు హక్కులు ఇవ్వాలని కోర్టులో కేసు వేశారు. అది కోర్టులో కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో విద్యుత్ ఏఈ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 440కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిని కేటాయించాలని కోరారు. దానికి స్పందించిన మున్సిపల్ కౌన్సిలర్లు వెంటనే.. ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని తీర్మానం చేశారు. దాన్ని జిల్లా కలెక్టర్‌కు పంపి భూమి కేటాయించాలని కోరతామన్నారు. ఆ విషయాన్ని పత్రికల్లో చదవిన నెక్నాంపూర్ బీజేపీ నాయకులు వేణుకుమార్ ఆధ్వర్యంలో దళితులు తమ భూమిని కేటాయించవద్దని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని మరో చోట కేటాయించాలని కలెక్టర్‌కు లేఖ రాస్తామని తెలిపారన్నారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ: నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ, అలకాపూర్ టౌన్‌షిప్ రోడ్డు నెంబర్ 13లోని శ్రీసీతారామచంద్ర , అభయాంజనేయస్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో బాగంగా శనివారం నిర్వహించిన కల్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కౌన్సిలర్లు వసంత రావు, పద్మారావు, ఆలయ కమిటీ చైర్మెన్ వి.నాగరాజు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభం



మల్కారం సొసైటీలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ సతీష్

శంషాబాద్ రూరల్: రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు మల్కారం సొసైటీ చైర్మన్ బి.సతీష్ తెలిపారు. శనివారం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ విక్రయ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తగిన మోతాదులోనే పంటలకు ఎరువులు వాడాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఆయా పంటలకు వాడాల్సిన మోతాదులో ఎరువులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టరు కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్ రామ్‌కు పలువురి నివాళి



జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: బాబు జగ్జీవన్ రామ్ వర్థంతి కార్యక్రమాలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లోని విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుద్వేల్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పాడి పరిశ్రమ కార్పొరేషన్ చైర్మన్ జి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు అన్నపురెడ్డి భీమార్జున రెడ్డి పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోరని శ్యాం, బాల్‌రాజ్, ప్రొఫెసర్ రవీందర్, కోరని రాజు, రగడంపల్లి శ్రావణ్, పలుగుచెరువు మహేశ్, పెండ్యాల సాయి మల్లిక్, మహ్మద్ ఖాలేద్‌తో పాటు దళిత సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో జగ్జీవన్ రామ్ పాత్ర కీలకం

బండ్లగూడ: దేశాభివృద్ధిలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ పాత్ర ఎంతో గొప్పదని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ అన్నారు. హైదర్షాకోట్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హజరై బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, ఏ–బ్లాక్ అధ్యక్షులు దప్ప నవీన్‌కుమార్, కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, రాము పాల్గొన్నారు.



రాష్ట్ర పాడి పరిశ్రమ కార్పొరేషన్ చైర్మన్ జి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు



హైదర్షాకోట్‌లోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్

150 పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాక్సిన్లు



ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో వరల్డ్ జోనోసిస్ దినోత్సవం సందరర్భంగా శనివారం 150 పెంపుడు జంతువులకు ఉచిత యాంటి రేబిస్ వ్యాక్సిన్లు ఇచ్చినట్లు విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ రఘునందన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో అసోసియెట్ డీన్ ఉదయ్ కుమార్, అసోసియెట్ ప్రొఫెసర్లు రాంసింగ్ లకావత్ పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధికి కృషి



పార్కులో లెవలింగ్ పనులను పరిశీలిస్తున్న చైర్మెన్, కమీషనర్

మణికొండ: పుప్పాలగూడలోని రాణిరుద్రమదేవి పార్కును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని మణికొండ మున్సిపల్ చైర్మెన్ కె. నరేందర్‌ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ కమీషనర్ డి. ప్రదీప్‌కుమార్, ఏఈ సంజయ్‌కుమార్, కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామిలతో కలిసి అందులో పర్యటించారు. ఈ సందర్భంగా పార్కులో ఉన్న పెద్ద రాళ్లను తొలగించి లెవలింగ్ చేయాలని, బ్యాడ్మింటిన్ కోర్టులను రిపేర్ చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు, జిమ్ మరమ్మత్తులు చేపట్టాలని ఏఈని ఆదేశించారు.

అనవసరంగా అర్ధరాత్రి తిరిగితే చర్యలు



తనిఖీలు చేపడుతున్న అత్తాపూర్ పోలీసులు

అత్తాపూర్ : అర్ధరాత్రి దాటాక అనవసరంగా బయట తిరుగుతూ అసాంఘిక కార్యక్రమాలు చేపట్టేవారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ జి. వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని జలాల్ బాబా నగర్ ఎం.ఎం. పహడి ఖయ్యూంనగర్, సులేమాన్ నగర్, చింతల్‌మెట్, 24 ప్రాంతాలలో అత్తాపూర్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ప్రారంభించిన ఈ తనిఖీలు శనివారం ఉదయం వరకు కొనసాగించారు.

వారాహి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

రాయదుర్గం: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు ఆరంభమయ్యాయి. మొదటి రోజు శనివారం ఆలయంలో అన్నపూర్ణా దేవికి అర్చనలు, అభిషేకం, అష్టోత్తర పూజ చేశారు. వారాహి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అన్నపూర్ణాదేవికి రుద్రాక్షలతో ప్రత్యేకంగా అలంకారం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తాం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మేయర్ లతాప్రేమ్‌గౌడ్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లో సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 1,5,13, 21 డివిజన్‌లలో రూ. 2.33 కోట్ల నిధులతో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్లకు శనివారం మేయర్ లతాప్రేమ్‌గౌడ్‌తో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వాయంతో ఉన్నప్పుడే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రావన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. వాటికి నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులను చేపడతామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాందాస్‌ముదిరాజ్, కమిషనర్ శరత్ చంద్ర, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్లు సాగర్‌గౌడ్, తలారి చంద్రశేఖర్, మాలతీ నాగరాజు వాసులు పాల్గొన్నారు.

పోలీసుల భారీ బందోబస్తు మధ్య శంకుస్థాపన

బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం జరిగిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. గత వారం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఉద్రిక్తతలు చోటుచేసుకోవడంతో అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

మొక్కలు నాటిన నాయకులు

రాజేంద్రనగర్: శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఉప్పర్‌పల్లిలోని బీజేపీ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకుడు బొక్క బాల్‌రెడ్డి హాజరయ్యారు. అంతకు ముందు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

నీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలం



మేనేజర్ శ్రీనివాస్‌కు నీటి సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్ సాగర్‌గౌడ్

బండ్లగూడ: నీటి సమస్యను పరిష్కరించాలని కోరిన అధికారులు చలనం లేకుండా వ్యవహరిస్తున్నారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బి.సాగర్‌గౌడ్ అన్నారు. ప్రతి రోజు అధికారుల కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యను పరిష్కరించేందుకు ఏ ఒక్కరూ స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న నీటి సమస్యను శనివారం జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌ను కలిసి వివరించారు. ఇప్పటికే పలు మార్లు ఆయనను కలిసి సమస్య పరిష్కరించాలని కోరిన ఏమాత్రం స్పందించడం లేదన్నారు.

హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులకు ఎక్సలెన్స్ అవార్డులు

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. హెచ్‌సీయూ పూర్వ విద్యార్థి ఏటీజీసీ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డాక్టర్ మార్కండేయ గోరంట్ల, ఏటీజీసీ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ విబిరెడ్డి ఇద్దరు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ద్వారా సైన్స్, ఇంజనీరింగ్‌లో ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. వీరిద్దరు నిజాం కళాశాల, హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు. హెచ్‌సీయూ నుంచి ప్లాంట్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేసిన డాక్టర్ గోరంట్ల మార్కండేయ, వ్యవసాయ బయోటెక్నాలజీలో డాక్టర్ విబిరెడ్డి అద్భుతమైన పనికి గుర్తింపుగా ఈ అవార్డును పొందారు. ఏటీజీసీ బయోటెక్‌లో డాక్టర్ గోరంట్ల, డాక్టర్ విబిరెడ్డి ఇద్దరు ప్రొఫెసర్ అర్జుల ఆర్ రెడ్డితో కలిసి పురుగు మందులు లేని ప్రపంచ దృక్పధాన్ని ప్రతిబింబించారు. వారిద్దరిని హెచ్‌సీయూ ప్రొఫెసర్లు, అధికారులు అభినందించారు.